క్లుప్తంగా

జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న మండల జేసీఎస్ ఇన్‌చార్జి కిశోర్‌కుమార్

లక్కవరపుకోట: మండలంలోని చందులూరు గ్రామంలో ఎర్రయ్యమ్మ పేరంటాల తీర్థం సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వ ర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ఈటోర్నమెంట్‌ను వైఎస్సార్‌సీపీ మండల జేసీఎస్ ఇన్‌చార్జి యడ్ల కిశోర్‌కుమార్ ఆదివారం ప్రారంభించారు. పోటీల్లో 30 జట్లు పాల్గొననున్నాయని నిర్వాహకులు తెలిపారు. టోర్నమెంట్ విజేతకు రూ.10 వేల నగదు బహుమతి, రన్నర్‌కు రూ.6 వేలు, తృతీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.3వేల నగదు బహుమతి, బెస్ట్ బౌలర్, బ్యాట్స్‌మెన్, ఆల్ రౌండర్‌కు ప్రత్యేక బహుమతులు అందచేస్తామని చెప్పారు.వైఎస్సార్‌సీపీ నాయకులు బోని అప్పలనాయుడు, కిసిరెడ్డి వినయ్, యడ్ల జోగారావు, యడ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రూ.5 లక్షల బీమా చెక్ అందజేత



మృతుడి కుటుంబ సభ్యులకు చెక్ అందజేస్తున్న నాయకులు

చీపురుపల్లి: మండలంలోని పత్తికాయవలస గ్రామానికి చెందిన మీసాల కృష్ణ ఇటీవల ప్రమాదవశాత్తూ మృతి చెందారు. ఆయన కుటుంబానికి వైఎస్సార్‌బీమా పథకంలో భాగంగా రూ.5 లక్షలు మంజూరయ్యాయి. సంబంధిత చెక్‌ను బాధి తుడి కుటుంబ సభ్యులకు పత్తికాయవలసలో ఏఎంసీ చైర్మన్ దన్నాన జనార్దనరావు, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ సువ్వాడ అప్పల నాయుడు, నాయకులు బి.టి.ఆర్.యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

13న జాబ్‌మేళా

జామి: నిరుద్యోగ యువతీ, యువకుల కోసం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీన భీమసింగి బాలాజీ జూనియర్, డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి నీలం గోవిందరావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. 20 బహుళ జాతి కంపెనీలు ఉద్యోగాలు కల్పించేందుకు ఇంటర్వ్యూలు చేయనున్నాయని పేర్కొన్నారు. 10వ తరగతి, డిగ్రీ, బీటెక్, పీజీ, ఐటీఐ కోర్సుల్లో ఉత్తీర్ణులై, 18 నుంచి 35 ఏళ్లలోపు వయసున్న వారు అర్హులని తెలిపారు. ఆసక్తిగల వారు 'స్కిల్‌యూనివర్స్.ఏపీఎస్ఎస్‌డీసీ.ఇన్' వెబ్ సైట్‌లో వివరాలను నమోదు చేసుకోవాలని, సంబంధిత రిఫరెన్స్ నంబర్ తో పాటు ఆధార్ కార్డు, విద్యార్హత సర్టిఫికెట్ల ఒరిజనల్, జెరాక్స్ కాపీలు, పాస్‌పోర్టు సైజ్ ఫొటో, రెజ్యూమ్ తీసుకుని ఉదయం 9 గంటలకు హాజరు కావాలని పేర్కొన్నారు. వివరాలకు 79898 26953 నంబర్‌ను, టోల్‌ఫ్రీ నంబర్ 99888 53335ను సంప్రదించాలని సూచించారు

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జామి: మండలంలోని తాండ్రంగి 11 కేవీ విద్యుత్ ఫీడర్‌లో మెయింటెనెన్స్ పనుల నిమిత్తం ఆ ఫీడర్ పరిధి గ్రామాలకు ఉదయం 10 గంటల నుంచి 11.30 వరకు విద్యుత్‌సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ దేముడుబాబు ఆదివారం ఓ ప్రకటన లో తెలిపారు. ఫీడర్ పరిధిలోని జాగరం, కొట్టాం, పావాడ, లక్ష్మీపురం,తాండ్రంగి, విజినిగిరి, తానవరం,ఆలుగుబిల్లి గ్రా మాలకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవం నేడు

లక్కవరపుకోట: మండల కేంద్రం ఎల్.కోటలో గ్రామ సచివాలయ నూతన భవనాన్ని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సోమవారం మధ్యాహ్నం ప్రారంభించనున్నారని పీఆర్ జేఈ వీరలక్ష్మి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.

కొత్తవలస: మండలంలోని పలుగ్రామాల్లో ప్రభుత్వ భవనాలను కడుబండి శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించనున్నారని పీఆర్ డీఈ సీహెచ్.స్వామినాయుడు ఆదివారం ఓప్రకటనలో తెలిపారు. రామలింగాపురం, వీరభద్రపురం, కంటకాపల్లి, కాటకాపల్లి, కొత్తవలస సచివాలయం-1 పరిధి, దేశపాత్రుని పాలెం, చింతలపాలెం, ఉత్తరాపల్లి గ్రామా ల్లోని సచివాలయాలు, రైతు భరో సా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్ భవనాలను ఎమ్మెల్యే ప్రారంభిస్తారని, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు హాజరు కావాలని కోరారు.

గజపతినగరం మండలంలో..

గజపతినగరం: మండలంలోని పురిటిపెంట గ్రామంలో హెల్త్ వెల్‌నెస్ సెంటర్, రైతుభరోసా కేంద్రం నూతన భవనాలను, రక్షితమంచినీటి పథకాలను ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య సోమవారం ఉదయం ప్రారంభించనున్నారని ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే కొనిశ గ్రామంలో హెల్త్‌వెల్ నెస్ సెంటర్, రైతుభరోసా కేంద్రం భవనాలను, రక్షితమంచినీటి పథకాన్ని, లోగిశలో హెల్త్‌వెల్ నెస్ సెంటర్ భవనాన్ని ఎమ్మెల్యే అప్పలనరసయ్య ప్రారంభిచనున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

మరడాంలో ప్రగతి వెలుగులు



మరడాం రైతు భరోసా కేంద్రం



నాడు-నేడులో భాగంగా మరడాం ఉన్నత పాఠశాలలో ఆవరణలో నిర్మించిన వాకింగ్ ట్రాక్



మరడాం ప్రాథమిక పాఠశాలలో నాడు-నేడులో భాగంగా ప్రభుత్వం సమకూర్చిన బెంచీలపై కూర్చొని చదువుకుంటున్న విద్యార్థులు

- మరడాం సచివాలయం పరిధిలో రూ.5.30 కోట్లతో అభివృద్ధి పనులు
- పథకాల ద్వారా ప్రజలకు ప్రత్యక్ష నగదు బదిలీ(డీబీటీ) విధానంలో కలిగిన లబ్ధి మొత్తం: రూ.17.61 కోట్లు
- పథకాల కోసం పరోక్షంగా(నాన్ డీబీటీ) ఖర్చు చేసిన మొత్తం: రూ.5.36 కోట్లు

దత్తిరాజేరు: మండలంలోని మరడాం గ్రామ సచివాలయం ప్రగతి పథంలో దూసుకుపోతోంది. ఈసచివాలయం పరిధిలో మరడాం, మర్రివలస గ్రామాలు ఉన్నాయి. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ గ్రామానికి మహర్దశ పట్టింది. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న సంస్కరణల ఫలితంగా గ్రామాల రూపురేఖలు మారాయి.మౌలిక సదుపాయాలు మెరుగుపడ్డాయి.అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు ప్రజలకు పారదర్శకంగా అందుతున్నాయి. ఈఅయిదేళ్లలో మరడాం సచివాలయం పరిధిలో ప్రజలకు వివి ధ పథకాల ద్వారా నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం రూ.17,61,52,023 జమ చేసింది. నాన్ డీబీటీ విధానంలో మరికొన్ని పథకాలకు రూ.5,36,58,962 ఖర్చు చేసింది. రూ.5.30 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. రూ.61.80 లక్షలతో గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రం భవనాలను నిర్మించారు. రూ.89 లక్షలతో నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా మరడాం ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను ఆధునికీకరించి, సదుపాయాల ను మెరుగుపరిచారు. జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా సచివాలయం పరిధిలో కుళాయిల ఏర్పాటుకు రూ.1.70 కోట్లు ఖర్చు చేశారు. రూ.1.40 కోట్లతో సీసీరోడ్లు, కాలువలు నిర్మించారు. మండల, జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిన పనిలేకుండా ప్రజలకు ప్రభుత్వ సేవలన్నీ గ్రామ సచివాలయం ద్వారా అందుతున్నాయి.





నాడు-నేడులో భాగంగా అభివృద్ధి పనులు జరిగిన మరడాం ప్రాథమిక పాఠశాల

రూ.2.50 లక్షలు లబ్ధి చేకూరింది



సీఎం జగన్ అమలు చేస్తున్న పథకాలు పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయి. అర్హులందరికీ పారదర్శకంగా పథకాలు అందిస్తున్నారు. జగనన్న అమ్మ ఒడి, వైఎస్సార్ ఆసరా, ఇల్లు, ఇతర పథకాల ద్వారా రూ.2.50 లక్షలు అందాయి.

– మామిడి శ్రీదేవి, లబ్ధిదారు. మరడాం

పథకాలు ఆదుకుంటున్నాయి..



సీఎం జగన్ అమలు చేస్తున్న పథకాలు ఆర్థికంగా ఆదుకుంటున్నాయి. గతంలో ఇంటి అవసరాలకు అప్పు చేసే వాళ్లం. ఇప్పుడు ఆ అవసరం లేదు. నాకు పింఛన్ వస్తోంది. వైఎస్సార్ చేయూత పథకం ద్వారా లబ్ధి చేకూరింది.ఇల్లు మంజూరు చేశారు. వైఎస్సార్ ఆసరా ద్వారా డ్వాక్రా రుణమాఫీ డబ్బులు అందాయి. అప్పులు లేకుండా సంతోషంగా జీవిస్తున్నాం.

– చింతల కొండమ్మ, లబ్ధిదారు, మరడాం

సాగు పెట్టుబడి సాయం అందింది



రైతు భరోసా పథకంలో భాగంగా వ్యవసాయ సాగుపెట్టుబడి కోసం ప్రభుత్వం సంవత్సరానికి రూ.13,500 చొప్పున అందించింది. గతంలో ఎరువులు, విత్తనాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాల ద్వారా గ్రామంలోనే విత్తనాలు, ఎరువులు లభిస్తున్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలు ఊరిలోనే అందుతున్నాయి.

– మచ్చిట్టి ఆదినారాయణ, రైతు, మరడాం



మరడాం గ్రామ సచివాలయం



ఎన్‌హెచ్-26 నుంచి మరడాం గ్రామానికి రూ. 80లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు



ఎన్‌హెచ్-26 నుంచి మర్రివలస గ్రామానికి రూ.80 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు

పథకాల ద్వారా ప్రజలకు ప్రత్యక్ష నగదు బదిలీ(డీబీటీ) వివరాలు...

పథకం	లబ్ధిదారులు	నగదు
వైఎస్సార్ పింఛన్ కానుక	660	రూ.6,55,18,500
జగనన్న అమ్మఒడి	341	రూ.1,55,21,605
వైఎస్సార్ చేయూత	345	రూ.1,63,12,500
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	157	రూ.54,08,969
ఆరోగ్య ఆసరా	99	రూ.6,63,225
వైఎస్సార్ రైతు భరోసా	574	రూ.2,82,51,100
వైఎస్సార్ కాపు నేస్తం	39	రూ.16,80,000
వైఎస్సార్ బీమా	12	రూ.13,50,000
జగన్న విద్యాదీవెన	301	రూ.66,87,910
జగనన్న వసతి దీవెన	220	రూ.31,78,001
వైఎస్సార్ కాపు నేస్తం	39	రూ.16,80,000
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	3	రూ.90,000
వైఎస్సార్ మత్స్యకార భరోసా	1	రూ.20,000
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	9	రూ.19,740
వైఎస్సార్ వాహన మిత్ర	33	రూ.10,10,000
సున్నావడ్డీ పంట రుణాలు	119	రూ.2,67,724
జగన్న చేదోడు	23	రూ.5,40,000
డ్వాక్రా మహిళలకు సున్నావడ్డీ	915	రూ.12,63,654
వైఎస్సార్ ఆసరా	639	రూ.1,30,39,578
వైఎస్సార్ కల్యాణమస్తు	1	రూ.50,000
జగనన్న తోడు(వడ్డీ)	55	రూ.27,382
ఇళ్ల బిల్లుల చెల్లింపులు	97	రూ.1,38,43,905
నాన్ డీబీటీ విధానంలో..		
గోరుముద్ద పథకం	210	రూ.20,80,470
ఇళ్ల స్థలాలు	109	రూ.2,68,14,000
జగనన్నతోడు రుణాలు	110	రూ.20,48,090
బైజూస్ కంటెంట్ ట్యాబ్‌లు	30	రూ.3,96,660
విద్యాకానుక	232	రూ.1,64,7,664
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	215	రూ.40,26,950

పేదలకు శాశ్వత ఆస్తి హక్కు



లబ్ధిదారులకు ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ

- 550 మందికి రిజిస్టర్డ్ ఇళ్ల పట్టాల పంపిణీ
- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ

చీపురుపల్లి: ఇళ్లు లేని పేదలకు స్థలంతో పాటు ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడమే కాకుండా.. ఆ ఇళ్ల పట్టాలను రిజిస్ట్రేషన్ చేసి శాశ్వత హక్కులతో లబ్ధిదారులకు అందజేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చె ప్పారు. చీపురుపల్లి మేజర్ పంచాయతీ కార్యాలయ ఆవరణలో రూ.43.6 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం-5 ను ఆదివారం ఆయన ప్రారంభించారు. అలాగే 550 మంది లబ్ధిదారులకు ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి బొత్స మా ట్లాడుతూ పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడమే గత ప్రభుత్వాల్లో ఎంతో కష్టమైన పనిగా ఉండేదన్నారు. కానీ నేడు సీఎం జగన్ ఎంతో గొప్ప మనసుతో అర్హులందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వడమే కాకుండా, వాటిని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తున్నారని చెప్పారు. ఇలా చేయడం వల్ల పేదలకు ఆస్తి హక్కు లభిస్తోందని, దేశ చరిత్రలోనే ఇదొక నూతన అధ్యాయమని చెప్పవచ్చని అన్నారు. చీపురుపల్లి మేజర్ పంచాయతీలోని అయిదు సచివాలయాల పరిధిలోని ప్రజలకు ఈ అయిదేళ్ల పాలనలో వివిధ పథకాల ద్వారా రూ.100 కోట్లు అందజేశామని తెలిపారు. మున్సిపాలిటీల్లో సైతం లేని ఇంటింటికీ తాగునీటి కుళాయిల సౌకర్యాన్ని పదిహేను సంవత్సరాల క్రితమే చీపురుపల్లి మేజర్ పంచాయతీలో ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు.ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్య, వైద్య రంగాల్లో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందన్నారు. గత ఎన్నికల్లో 600 హామీలు ఇచ్చి గాలికొదిలేసిన చంద్రబాబునాయుడు మళ్లీ ఎన్నికలు వచ్చే సరికి సూపర్ సిక్స్ పేరుతో మరోసారి మోసం చేసేందుకు వస్తున్నాడని, ఆయన్ని నమ్మవద్దని సూచించారు. మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ, జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మీసాల వరహాలనాయుడు, బెల్లాన వంశీకృష్ణ, పతివాడ రాజారావు, ఇప్పిలి గోవింద, ముల్లు పైడిరాజు, మహంతి లక్ష్మి, ఇప్పిలి తిరుమల, రాందాసు, కొసిరెడ్డి రమణ, మల్లెంపూడి శ్రీను, దాలయ్య, కింతలి మధు పాల్గొన్నారు.

అవినీతి రహిత పాలన అందించాం

- ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



కొత్తూరులో రైతు భరోసా కేంద్రం భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

శృంగవరపుకోట: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అవినీతి రహిత, సంక్షేమ పాలన అందిస్తోందని, ఇచ్చిన హామీలన్నీ సీఎం వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి అమలు చేశారని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని ఎస్.కోట తలారి గ్రామంలో సచివాలయ నూతన భవనం, గోపాలపల్లిలో సచివాలయం, వెల్‌నెస్ సెంటర్ భవనాలను, కొత్తూరులో రైతు భరోసా కేంద్రం భవనాన్ని ఎమ్మెల్యే ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా సాయం అందించామని, ఎక్కడా ఒక్క రూపాయి లంచం ఇవ్వకుండా, దళారీలు, అవినీతి లేని ప్రభుత్వాన్ని జగనన్న నడిపారన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబులా అబద్ధాలు, మాయమాటలు చెప్పడం సీఎం జగన్‌కు తెలియదన్నారు. మంచిచేసింది ఎవరో, మోసం చేసింది ఎవరో గుర్తించాలని ప్రజలకు సూచించారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని కోరారు. సర్పంచ్‌లు రంది అరుంధతి, చిట్టిపాల లక్ష్మి, ఎంపీటీసీలు ఎం.వి.దుర్గాప్రసాద్, గుమ్మడి సన్యాసప్పడు, రాపర్తి రామచంద్రరావు, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, నాయకులు రంధి అనంత్, చిట్టిపాల సత్తిబాబు, వాకాడ రాంబాబు, కుమార్, కె.వెంకటరావు, సూర్యారావు, కృష్ణ, మూర్తి, ఈశ్వరరావు, బంగారునాయుడు, ఉల్లి శంకర్ పాల్గొన్నారు.

జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం



కె.పాలవలస సచివాలయ భవనం ప్రారంభోత్సవంలో మంత్రి బొత్స సత్యనారాయణ, నాయకులు

- మంత్రి బొత్స సత్యనారాయణ

చీపురుపల్లిరూరల్(గరివిడి): రాష్ట్రంలో మరింత అభివృద్ధి, ప్రజలకు సంక్షేమం జరగాలంటే జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని, ప్రజలంతా ఆయన్ని ఆశీర్వదించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ కోరారు. గరివిడి మండలంలోని ఏనుగువలసలో సచివాలయం కుమరాంలో సచివాలయం, రైతుభరోసా కేంద్రం, కె.పాలవలసలో సచివాలయం,రైతుభరోసా కేంద్రం నూతన భవనాలను, నీటి శుద్ధ జలం ప్లాంట్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సామాన్యుల నుంచి అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నెలకొల్పిన గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు సక్రమంగా, సకాలంలో అందుతున్నాయన్నారు. గతంలో రైతులు ఎరువులు,విత్తనాల కోసం మండల కేంద్రాల్లో పడిగాపులు కాయాల్సి వచ్చేదని, నేడు గ్రామాల్లోనే రైతు భరోసా కేంద్రాల ద్వారా అందుతున్నాయని చెప్పారు. ప్రతి ఇంటికీ పథకాలు అందించామని, మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రత్యేకంగా పథకాలు అమలు చేశామని తెలిపారు. ప్రజలను మోసం,దగా చేసేందుకు చంద్రబాబు మరోసారి అధికారం కోసం ప్రయత్నిస్తున్నారని, ఆయన్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. జాయింట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్,ఎంపీపీ మీసాల విజయలక్ష్మి, జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, ఏనుగువలస గ్రామ సర్పంచ్ మీసాల నాగభూషణరావు, ఎంపీటీసీ కంది శ్రీనివాసరావు, కుమరాం ఎంపీటీసీ రఘుమండ శ్రీదేవి, పాలవలస సర్పంచ్ మీసాల ప్రసాదరావు, వైస్ ఎంపీపీలు జి.రామకృష్ణరాజు, శ్రీరాములనాయుడు, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొణిశ కృష్ణంనాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి పొన్నాడ కుమార్ నాయకులు రఘుమండ చంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం..

సార్వత్రిక ఎన్నికల సమయం దగ్గరపడిందని, వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు సమష్టిగా పని చేయాలని ఆపార్టీ మండలాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, జెడ్పీటీసీలు పార్టీ శ్రేణులకు సూచించారు. మేము సిద్ధం -మా బూత్ సిద్ధం' సమావేశాలను గుర్ల మండలంలోని గుర్ల, గుజ్జింగివలస, గోషాడ, జమ్ము, జమ్ముపేట, దత్తిరాజేరు మండలంలోని పెదమానాపురంలో, వేపాడ మండలంలోని బల్లంకి, బానాది, దబ్బిరాజుపేట, మెరకముడిదాం మండలంలో ని గొల్లలవలస, గరుగుబిల్లి, సాతాంవలస, సోమలింగాపురం, రామాయవలస, కొండలావేరు, బొండపల్లి మండలంలోని దేవుపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించారు. బూత్ కమిటీ సభ్యులు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని వివరించాలని సూచించారు. అనంతరం 'మేము సిద్ధం ..మాబూత్ సిద్ధం' కిట్లు అందజేశారు.

– గుర్ల/ దత్తిరాజేరు/వేపాడ/మెరకముడిదాం /బొండపల్లి



దత్తిరాజేరు మండలం పెదమానాపురంలో బూత్ కమిటీ సభ్యులకు 'మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం కిట్లు అందజేస్తున్న జెడ్పీటీసీ రాజేశ్వరి, మండల నాయకులు



గుర్లలో బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలకు కిట్లు అందజేస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు, మండల నాయకులు




మెరకముడిదాం మండలం గొల్లలవలసలో గృహసారధులు, బూత్‌కమిటీ సభ్యులకు కిట్లు అందజేస్తున్న మండల నాయకులు



వేపాడ మండలం దబ్బిరాజుపేటలో మేము సిద్ధం అంటూ నినాదాలు చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

భావితరాలకు ఆదర్శం సావిత్రిబాయి పూలే



సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జమ్మాదేవిపేట ఆశ్రమ పాఠశాల బోధన సిబ్బంది, విద్యార్థినులు

లక్కవరపుకోట: స్త్రీల విద్యావృద్ధికి సావిత్రి బాయి పూలే చేసిన కృషి ఎనలేనిదని జమ్మాదేవిపేట మహాత్మా జ్యోతి రావు పూలే బాలికల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ యు. విజయ్‌కుమార్‌పాత్రో అన్నారు. పాఠశాలలో సావిత్రి బాయి పూలే వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. సావిత్రిబాయిపూలే చిత్రపటానికి ఉపాధ్యాయినులు, విద్యార్థినులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అలాగే కొత్తవలస తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో సావిత్రిబాయిపూలే విగ్రహానికి మండల రెవెన్యూ అధికారి సీహెచ్.రాజేష్, వీఆర్ఓ రామానుజం పూలమాలలు వేసి నివాళులర్పించారు.



గంట్యాడ మండలం బోనంగిలో మహిళకు కరపత్రం అందజేస్తున్న సర్పంచ్ సోంబాబు, నాయకులు



బొండపల్లి మండలం గొట్లాంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

గడప గడపకూ సంక్షేమం



గజపతినగరంలో కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల ద్వారా ఇంటింటికీ చేకూరిన లబ్ధిని ప్రజాప్రతినిధులు, వలంటీర్లు, గృహ సారథులు ప్రజలకు వివరిస్తున్నారు. ప్రతీ కుటుంబానికి ఈ అయిదేళ్ల పాలనలో ఏయే పథకాల ద్వారా ఎంత మేర లబ్ధిచేకూరిందనే వివరాలతో ముద్రించిన కరపత్రాలను అందిస్తున్నారు. గజపతినగరంలో మండల వైఎస్సార్‌సీపీ నాయకుడు శీర రమణ, గంట్యాడ మండలం బోనంగిలో సర్పంచ్ అంతకపల్లి సోంబాబు, బొండపల్లి మండలంలోని గొట్లాంలో పీఏసీఎస్ అధ్యక్షుడు మహంతి రమణ ఆధ్వర్యంలో ఆదివారం ఈ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

– గజపతినగరం/గంట్యాడ/ బొండపల్లి